# సాతాను నిన్ను కష్టపెట్టినప్పుడు (4:1-7)

సాతాను సజీవంగానే ఉన్నాడు. వాడు భూగ్రహంమీద ఉన్నాడు.[1] ''మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదుకుచు తిరుగుచున్నాడు'' (1 పేతురు 5:8). అపవాదిని గూర్చియు, వాని చర్యలను గూర్చియు ప్రకటన 12లో స్పష్టంగా చెప్పబడింది. గర్భవతియైన స్త్రీతోను ఎర్రని మహా ఘటసర్పంతోను ఆ అధ్యాయం ప్రారంభింపబడుతుంది. ''కననైయున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘటసర్పము ఆ స్త్రీ యెదుట నిలుచుండెను'' (4b వ.). ఆ ఘటసర్పం సాతాననియు (9 వ.), ఆ శిశువు క్రీస్తనియు గుర్తించబడ్డారు.[2] మరో విధంగా చెప్పాలంటే - యేసును నశింపజేయాలనేది అపవాది ఉద్దేశమైయుంది. ఆయన జనన సమయంనుండి కూడా - హేరోదు శిశువులను సంహరించినది మొదలు సిలువవరకు సాతానుయొక్క క్రూరమైన ప్రయాసలను గూర్చి సువార్త రచనలు తెలియజేస్తున్నాయి. అయినా, యేసును నశింపజేయాలన్న తన సకల ప్రయత్నాల్లో అపవాది విఫలుడయ్యాడు. ''ఆ శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనము నొద్దకును కొనిపోబడెను''ని 5వ వచనం తెలుపుతుంది. ఇది యేసుయొక్క ఆరోహణాన్ని సూచిస్తుంది. ఆ శిశువును వెంటాడను ఆ ఘటసర్పం ప్రయత్నించిందిగాని, అది భూమిమీదికి పడద్రోయ బడింది. తన రౌద్రాన్ని ఆ స్త్రీపై ప్రదర్శించడానికి వెళ్లగా పూనుకొన్నాడుగాని, ఆమె కాపాడబడింది. ''అందుచేత ఆ ఘటసర్పము ఆగ్రహము తెచ్చుకొని, దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసునుగూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్న ఆమె సంతానములో శేషించిన వారితో యుద్ధము చేయుటకై బయలువెడలి సముద్రతీరమున నిలిచెను'' (17 వ.). అపవాది క్రీస్తును నశింపజేయలేకపోయినందున, నిన్ను, నన్ను (క్రైస్తవులను) నశింపజేయడంకన్న వానికి ఏ చిన్న కోర్కెలేదు.

సంఘాన్ని నశింపజేయడానికి అపవాది ప్రయాసయొక్క ప్రారంభం ఈ పాఠం తెలియజేస్తుంది.[3] బాల్యదశలోని సంఘం శాంతి సమాధానాలను అనుభవించిన మాట వాస్తవమైనా, అది కేవలం - ''తుఫానుకు ముందు నెమ్మది'' లాంటిదే. దేవుని ప్రజలను అపవాది ఎక్కువ కాలం విడిచిపెట్టడు. మన గత పాఠంలో, అపొ. 3లోని పఠనాన్ని ముగించుతూ, పేతురు యోహానులు దేవాలయంనొద్ద కుంటివాని స్వస్థపరచిన

సంఘటన చూచాం. ఉత్సాహంతోకూడిన జనసమూహానికి పేతురు సువార్తను ప్రకటించాడు. తటాలున అతని ప్రసంగం నిలుపుచేయబడింది. క్రైస్తవులపై తొలిహింస ప్రారంభమయ్యింది. ఈ పాఠంలోను, రాబోయే రెండింటిలోను, అపొస్తలులు ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొన్నారో చూస్తూ, ''అపవాది మనలను కష్టపెట్టే సమయంలో'' మనం అట్టి పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో చూద్దాం.

## ఆశ్చర్యపడకండి (4:1-3)

''క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు. హింసపొందుదురు'' అని పౌలు తెలియజేశాడు (2 తిమోతి 3:12). ''మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమలనుగూర్చి మీకేదో యొక వింత సంభవించినట్లు ఆశ్చర్యపడకుడి'' అని పేతురు వివరించాడు (1పేతురు 4:12). హింస కలిగినప్పుడు మనం ఆశ్చర్యపడనవసరం లేదు.

''... వారు మిమ్మును బలత్కారముగాపట్టి, నా నామము నిమిత్తము మిమ్మును రాజులయొద్దకును అధిపతులయొద్దకును తీసికొనిపోయి, సమాజమందిరములకును చెరసాలలకును అప్పగించి హింసింతురు ... నా నామము[4] నిమిత్తము మీరు మనుష్యులందరిచేత ద్వేషింపబడుదురు'' అని ప్రభువు తన శిష్యులకు ముందుగానే హెచ్చరిక చేశారు[5] (లూకా 21:12, 17). హింస వస్తుందా, లేదా అనే ప్రశ్నలేదు; అయితే అది ఎప్పుడ వస్తుంది? అనేదే ప్రశ్న. ఆ ప్రశ్నకు బదులు -పేతురు యోహానులు ఆటంక పరచబడినప్పుడే వచ్చింది:

> వారు ప్రజలతో మాటలాడుచుండగా, యాజకులును దేవాలయపు అధిపతియు సద్దూకయ్యులును - వారు ప్రజలకు బోధించుటయు, యేసునుబట్టి మృతులలోనుండి పునరుత్థానము కలుగునని ప్రకటించుటయు చూచి కలవరపడి వారి మీదకి వచ్చి వారిని బలత్కారముగా పట్టుకొని, సాయంకాలమైనందున మరునాటివరకు వారిని కావలిలో ఉంచిరి (1-3 వచ.).

అపొస్తలులను బంధించినవారు - యెరూషలేములోని - మత, రాజకీయ, సాంఘీక నాయకులే; పట్టణపు అధికార వర్గానికి ప్రాతినిధ్యం వహించినవారు!

''యాజకులు'' అంటే - ''ప్రధానయాజకులై''[6] యుండవచ్చు (23 వ.). ఈ యాజకులగుంపు ప్రధానయాజకులుగా ఒకని తరువాత మరొకడు వచ్చి వారితో కూడినదైయుండవచ్చు (6 వ.). వారితోపాటు, దేవాలయపు కార్యక్రమాలను జరిగించే యాజకులై ఉండియుంటారు.[7] దేవాలయపు అధిపతి దేవాలయంయొక్క భద్రతకు బాధ్యుడైయుంటాడు.[8] ''సద్దూకయ్యులు'' అనే తెగవారు కొద్దిమందైనా, దేవాలయాన్నేమి, పాలస్తీనాను సహితం వారు తమ గుప్పిట్లో పెట్టుకొని యున్నారు.[9] ప్రధానయాజకుడు సద్దూకయ్యుడే (5:17); సన్‌హెడ్రిన్ సభలో ఎక్కువమంది

సద్దూకయ్యులే. రోముతో సహకరించడానికి సద్దూకయ్యులు యిష్టపడినందున, దేశంలో వారే బలమైన రాజకీయశక్తిగా రూపొందారు. అపవాది సంఘాన్ని హింసింప బూనినప్పుడు, తన మొదటి ''జట్టు''ను సంఘానికి విరోధంగా పంపాడు.

హింస అనేది పట్టణంలో ఉండే బహు ఉత్తమమైన వారినుండి, మతనాయకుల నుండి, కడకు సంఘ సభ్యులనుండి సహితం కలుగవచ్చు (2 కొరింథీ. 11:26)! అపవాది ఎట్టివారినైనా ఉపయోగించుకోగలడు; ఉపయోగించుకొంటాడు (మత్తయి 16:23 చూడు).

మన హింసకు కారణాలు మనలను ఆశ్చర్యంలో ముంచివేయనవసరం లేదు. పేతురు యోహానులు - దేవునిదేగాని, నరునిదేగాని, ఏ చట్టాన్ని మీరారు? ఏమీలేదు. వారు కేవలం ఒకని స్వస్థపరచారు; ఒక ప్రసంగం చేశారు. అయితే ఆ దినాల్లో ఉన్న బలమైన జనమే భయోత్పాతంగా తయారయ్యారు.[10] అపొస్తలుల పరిచర్యలో మూడు ప్రత్యేకమైన సంగతులు ఆ అధికార - దళారులను కలతపరచాయి. అవి ఏవంటే:

(1) పేతురు యోహానులు ''ప్రజలకు బోధించుచుండిరి.'' పేతురు యోహానులు ప్రజలకు బోధించే వాస్తవం వారికి అంగీకారం కాకుండాపోయింది; ఆ ఆధిక్యతను తమకే ఉంచుకోవాలని వారు కోరుకొన్నారు. అన్నిటికంటె ముఖ్యంగా, పేతురు యోహానులు బోధించేది ఏదో అది వారికి యిష్టంలేకుండా పోయింది. మెస్సీయాను వారు హత్యచేసినట్టు అపొస్తలులు వారిపై నేరస్థాపన చేశారు (3:14-15)!

(2) పేతురు, యోహానులు - ''యేసునుగూర్చి ప్రకటించారు.'' రోమీయులు యేసును సిలువకు మేకులతో కొట్టినప్పుడు, తమకు తొందరలు కలుగజేశావాడు అంతరించిపోయాడులే అని వారు తలంచారు, కాని తాను జీవించిన దినాల్లో ఉన్నవారి కంటే - యిప్పుడు ఆయనకు మరెక్కువ మంది శిష్యులయ్యారు!

(3) పేతురు, యోహానులు - ''యేసునందు మృతుల పునరుత్థానము కలుగునని ప్రకటించుచుండిరి''. యేసు మృతులలోనుండి లేపబడ్డాడని వారు ప్రచురించడం మాత్రమే గాక, యేసుక్రీస్తుద్వారా మృతుల పునరుత్థానమును కలుగునని వారు ప్రకటించారు.[11] కొన్ని అంశాలు మాత్రమే సద్దూకయ్యులను బాధిస్తాయి.[12] వారు పునరుత్థానాన్ని నమ్మలేదు. ప్రకృతికి అతీతమైన వాటియందు వారు నమ్మిక యుంచలేదు. (అపవాది అనేవానిమీద కూడా వారికెలాంటి నమ్మకంలేదు). పేతురు యోహానులు ఏ చట్టాన్ని అతిక్రమింపక పోవచ్చు, గాని వారి అంతస్థును కలతపెట్టడం ప్రాణహానికరం. ఎందుకంటే అధికారం సద్దూకయ్యుల చేతిలో ఉన్నట్టుంది.

కొన్నిసార్లు క్రైస్తవులంగా మంచి చేసినందుకే అపవాది మనకు కష్టాలు తెచ్చి పెడతాడు. ''మనం ఎవరినీ బాధించడంలేదని'' అంటాం. ''క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు హింసపొందుదురని'' పౌలు తెలిపాడు

(2 తిమోతి 3:12). ప్రభువైన యేసు సహితం ''మేలు చేయుచు సంచరించిరి'' అని వ్రాయబడింది (10:38), అయినా ఆయన సిలువవేయబడ్డారు.

అంతేకాదు, దేవుని వాక్యాన్ని నమ్మి, దాన్ని బోధిస్తుంటే అపహసించుతున్నందుకు కొందరుఆశ్చర్యపడతారు. దానికి సందేహించనవసరంలేదు. మనం సక్రమంగా బ్రదుకుతూ, దేవుని వాక్యాన్ని ప్రకటిస్తుంటే అపవాది సహించలేడు, మన మంచి తనాన్ని నిరర్థకం చేయడానికి వాడు ప్రయత్నిస్తాడు దాన్ని గుర్తుంచుకో!

యూదా మతనాయకులు పేతురు యోహానులను బంధించినప్పుడు, సాయంకాల మైనందున[13] మరునాటివరకు వారిని చెరసాలలో[14] ఉంచారు. చట్ట[15] సంబంధమైన కొన్ని కార్యక్రమాలను పూరించడానికి అలాచేసి ఉంటారు. లేదా, వారి అధికారాన్ని ధిక్కరించడమంటే ఏమో - పేతురు యోహానులకు రుచిచూపించడానికి వారిని ఆ రాత్రి బంధించియుంచారేమో!

## నీ ఆశను నిరాశచేసికోవద్దు (4:4-6)

సాతాను మనకు కష్టం కలిగించే సమయంలో - మనలో కొందరు బహుగా నిరాశచెందుతారు: ''ఏమి బాగులేదు; మనం వదలిపెట్టేద్దాం'' అని తలంచుతారు. దీన్ని ఆలోచించు: మనం కొనసాగిస్తే ప్రభువుకొరకు గొప్పకార్యాలు జరుగుతాయని అపవాదికి తెలుసు గనుక, వాడు మనకు కష్టాలను కలిగిస్తూ ఉండవచ్చు! ఒకవేళ సువార్త ప్రకటించుతూ ఉండగా, నన్ను బంధించి చెరసాలలో వేస్తే, సువార్త ప్రయాసలు వ్యర్థమైపోతున్నట్టి భావనతో నేను శోధింపబడవచ్చు. అయినా పేతురు ప్రసంగంయొక్క ఫలితాలను గమనించు: ''వాక్యము వినినవారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదువేలు ఆయెను'' (4 వ.). పేతురు, యోహానులు బంధింపబడిన సంగతి వారు చూచారు. అయినా వారు క్రైస్తవులవ్వడానికి అది వారికి ఆటంకంగా లేదు! వర్తమానికులు బంధింపబడ్డారు గాని, వారి వర్తమానం బంధింపబడలేదు. యథార్థమైన హృదయాలలోనికి వాక్యం అంగీకరింపబడినప్పుడు, అది శక్తివంతంగా ఉంటుంది (లూకా 8:15; రోమా. 1:16).

''నమ్మిరి'' - అనే నాల్గో వచనంలోని మాటకు కేవలం యేసును మెస్సీయాగా నమ్మేస్థితిమేరకు వారు వచ్చారని అర్థంకాదు. ''నమ్మిక'' అనేది - ''విని విధేయతను కనుపరచిరి''[16] అనే తీరులోనే ఉపయోగింపబడింది. కార్యగ్రంథంలో కొన్ని సందర్భాలు మాత్రమే మార్పుపొందిన వారి వివరాలు యిస్తాయి.[17] తక్కిన సంద ర్భాలలో ''...విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి'' (5:14); ''...అనేకులు విశ్వాసమునకు విధేయులైరి'' (6:7); అని సంక్షిప్త సమాచారమే యివ్వబడింది. ''దేవుడు పక్షపాతికాడు గనుక (10:34), 4వ వచనంలో చెప్పబడినవారు, పెంతెకొస్తు దినాన జరిగించిన మూడువేలమందివలెనే - మారుమనస్సుపొంది

బాప్తిస్మం పొంది యుంటారనే దానికి సందేహమేమీలేదు.'' A Church of England text bookలో - ''ఇంతలో దాదాపు ఐదువేలమంది యూదులు, స్వస్థతనుగూర్చిన అద్భుతాన్ని చూచిగాని, వినిగాని, పేతురుయొక్క సవ్వాలును అంగీకరించి, సంఘములోనికి బాప్తిస్మము పొందిరి''[18] - అని గుర్తించింది. అపొ. 3లో పేతురు తన ప్రసంగంలో బాప్తిస్మాన్నిగూర్చి ప్రస్తావించకపోతే,[19] బాప్తిస్మం పొందాలని వారికి ఎలా తెలుసు? అనుదినం ప్రజలు బాప్తిస్మం పొందుతునే ఉన్నారు (2:41, 47)! యెరూషలేములో బాప్తిస్మం అనే కార్యక్రమం క్రైస్తవులకు ఒక సాధారణమైన దృశ్యంగా ఉంది! క్రైస్తవుడు కాగోరిన ప్రతివానికి ఏమి జరిగించాలో తెలిసిపోయింది.

మండే మంటలో నెయ్యిపోసినట్టు, సంఘాన్ని నశింపజేయాలని తలపెట్టిన అపవాది ప్రయత్నాలు సంఘవిస్తరణకే దోహదమయ్యాయి.

అపొస్తలులయొక్క సాక్ష్యాన్ని రూపుమాపడానికి బంధకాలు, చెరసాల అనేవి అపవాదియొక్క తొలి ప్రయత్నాలు మాత్రమే. అపొస్తలులకు విరోధంగా చర్య తీసికొన డానికి బలమైన అధికార వర్గం సమకూడింది:

> మరునాడు వారి అధికారులును పెద్దలును శాస్త్రులును యెరూషలేములో కూడు కొనిరి. ప్రధానయాజకుడైన అన్నయు కయపయు, యోహానును అలెక్సంద్రును ప్రధానయాజకుని బంధువులందరును వారితో కూడా ఉండిరి (5-6 వచ.).

''అధికారులు'' ''ప్రధానయాజకులే'' (23 వ.). ''పెద్దలు'' - జ్ఞానంలోను, అనుభవంలోను పేరు పొందిన వృద్ధులు. శాస్త్రులంటే[20]- ధర్మశాస్త్ర పారాయణలుగా ఎంచబడినవారు. ఈ మూడు విధాలైన జనం కలిసి ''సెన్‌హెడ్రిన్''[21] అని పిలువబడ్డారు. ఈ ''సెన్‌హెడ్రిన్'' అనేది యూదుల శాసనసభగాను (5:21), ప్రధాన న్యాయస్థానంగాను పనిచేస్తుంది. గలిలయ జాలరులకు ఏమిచేయాలో తీర్మానించ డానికి గాను, పాలస్తీనాలోని అధికార వర్గమంతాకూడి ఆలోచింపవచ్చారు!

పరిస్థితియొక్క ప్రాముఖ్యత అక్కడ కూడిన జనంమీద ఆధారపడి ఉంది. ప్రధానయాజకుడైన ''అన్న'' అక్కడున్నాడు. ప్రధానయాజకుడనేది గౌరవపదమైన బిరుదు.[22] అనేక సంవత్సరాలు ప్రధానయాజకుడుగా పనిచేసిన తరువాత అతడు రోమీయులచే, దించివేయబడ్డాడు. ఎక్కువమంది యూదులు అతన్ని ప్రధాన యాజకుడనుకుంటారు. అయినా, ఆ ఉద్యోగం వెనుక ఉన్న శక్తి అతడే.[23] కయప అనేవాడు ఆనాటి ప్రధానయాజకుడు, ''అన్న''కు కయప అల్లుడు (మత్తయి 26:57; యోహాను 18:13, 24). యోహాను, అలెక్సంద్రు అనేవారు ఎవరో సరిగా తెలియదు. అయితే లూకాయొక్క పాఠకులకు వారు పరిచయమున్న అధికారులే. ప్రధాన యాజకుని బంధువులున్నారని లూకా గుర్తించాడు.[24] యెరూషలేములో గొప్పవాడన బడే వాడెవడైనావుంటే, వాడు అక్కడ ఉన్నట్టుంది.

ఒకవేళ పేతురు, యోహానుల స్థానంలో నేనే నిలిచి, దేశజనులలో అత్యధికమైన ''అధికారబలములు'' గలవారి యెదుటికి నేను పిలువబడినట్టయితే, ఆ పరిస్థితిని సాహసింప సాధ్యం కానట్టిదిగా నాకు గోచరించేదే. అయితే పేతురు యోహానులు దానిని అవకాశంగా చూచారు. హింసవస్తుందని ప్రభువు తన శిష్యులను హెచ్చరించి నప్పుడు, ఆయన వారితో యిలా అన్నారు: ''...వారు మిమ్మును బలత్కారముగా పట్టి, నా నామము నిమిత్తము మిమ్మును రాజులయొద్దకును, అధికారులయొద్దకు తీసికొనిపోయి, సమాజ మందిరములకును చెరసాలలకును అప్పగించి హింసింతురు. ఇది సాక్ష్యార్థమై మీకు సంభవించును'' (లూకా 21:12-13). సెన్‌హెడ్రిన్ వారికి బోధించే అవకాశం పేతురు యోహానులకు యింకెలా లభిస్తుంది? సంకెళ్లతో బంధింపబడి వారియెదుట నిలిస్తేనే గదా?

కార్యగ్రంథంలో గుండా మనం వెళ్లేటప్పుడు, క్రైస్తవుడు సభయెదుటికి లాగబడిన ప్రతిసందర్భంలో, అతడు తన్నుతాను కాపాడుకొనడానికి ప్రయత్నించడానికి బదులు, తన ప్రభువైన యేసును ప్రకటించే అవకాశంగానే దాన్ని ఉపయోగించుకున్నాడు!

సాతాను మనలను కష్టపెట్టే మాట వాస్తవమేగాని, మనం నిరాశచెందకుండా కండ్లు తెరిచిచూడగలిగితే - ప్రభువునుగూర్చి ప్రకటించడానికి-మనకు యింతకముందు ఎన్నడూలేని అవకాశాలు లభిస్తాయి!

## అపవాది చట్టాలను అనుసరించి ఆడకు (4:7-8)

5వ వచనంలో - ''మరునాడు వారి అధికారులును పెద్దలును శాస్త్రులును యెరూషలేములో కూడుకొనిరి'' అని వ్రాయబడియుంది. ''వారు పేతురును యోహానును వారిమధ్యను నిలువబెట్టి - మీరు ఏ బలముచేత ఏ నామమును బట్టి దీనిని చేసితిరని అడుగగా'' (7 వ.). నీవు ఆ అపొస్తలులలో ఒకడవనుకో నీ చుట్టూ అర్థచంద్రాకారంగా 71మంది న్యాయాధిపతులు[25] కూర్చున్నారు. పాదములమట్టుకు దిగజారునంత పెద్దగౌనులను ధరించినవారై వికటమైన ముఖాలతో నీవైపు చూస్తున్నారు. వారి వెనుక భాగాన నిలిచి అనేకులు అదే వ్యతిరేకతను కనుపరచే వారున్నారనుకో. నీకు యిరువైపుల కోర్టు అధికారులున్నారు. వారి పగ లేక శత్రుత్వ మంతటిని భరించుతూ - నీవు, నీతోటి మరో అపొస్తలుడు- మీరు స్వస్థపరచిన మనుష్యుడు[26] నిలిచియున్నారనుకో. స్నేహభావాన్ని కనుపరచే ముఖంకొరకు చుట్టూ కలయజూచావు. ఎక్కడా కన్పించలేదు. ఈ జనమే యేసుకు మరణదండన విధింప గోరిందనే సంగతి నీకు జ్ఞాపకం వచ్చింది. ఆ పరిస్థితి అపొస్తలులను భయపెట్టేలా ఉందికదూ? నేనైతే భయపడియుండేవాడనే!

సభయొక్క కార్యక్రమం ప్రారంభింపబడింది గనుక గతంలో ఏమి జరిగిందో దాన్ని జ్ఞాపకం చేసికొంటే అదెలాగుంటుందో గ్రహింపవచ్చు. వారిమీద మోపబడిన

నేరాన్ని బహిరంగంగా చదవడంద్వారా తీర్పు ప్రారంభింపబడియుండవచ్చు గాని, అసందర్భమైన ప్రశ్న అడగడంతో అది ప్రారంభమయ్యింది. ''మీరు ఏ బలముచేత, ఏ నామమునుబట్టి దీని చేసితిరి?''[27] అని వారినడిగారు. వారి ప్రశ్న దేనికి సంబంధించి నట్టు?: అది స్పష్టతకు సంబంధించిందా? బోధకు సంబంధించిందా? మరియింకా దేనికైనా సంబంధించిందా? అపొస్తలులను బంధించడానికి ఆ మహాసభవారికి న్యాయసమ్మతమైన ఏ కారణముూలేదు (21 వ.). పేతురు యోహానులు ఏదో ఒక సమాధానం చెప్పితే, సమాధానంలో దొరికిన లోటును పట్టుకొని వారిని శిక్షించ బూనినట్టున్నారు. ఇలాటి పద్ధతిని గతంలో మనం ఎక్కడ చూచాం? యేసుకు తీర్పు జరిగే సమయంలో! (లూకా 22:66-71). పేతురు యోహానులను తీర్పుతీర్చే సమయంలో కూడా - అవే ముఖాలు, అదే పద్ధతి - అదే వేషధారణ, అదే ప్రశ్నా విధానం కూడా! ఎక్కడో పడిపోయిన తాడుముక్కను పట్టుకొని అపొస్తలుల ప్రాబల్యమనే చిక్కును ఊడదీయ్యాలని యూదా మతాధికారులు అడుగుతున్నారు![28]

ప్రశ్న తేటగా ఉండకపోయినా, దానికి మూడు చిక్కులు, లేక బోనులు పెట్టబడ్డాయి. వారు మొదటిగా - ''ఏ బలమును (లేక శక్తిని) బట్టి'' ... మీరు దీనిని చేసితిరని అడిగారు. శక్తి లేక బలం అనేది, ''అద్భుతము'' అనేది ఒకే గ్రీకు మూలం నుండి తర్జుమాచేయబడ్డాయి. దీనిని ''అద్భుత శక్తి'' అనికూడా తర్జుమాచేయవచ్చు. మోషేధర్మశాస్త్ర ప్రకారం - ''మంత్రవిద్య'' అనేది మరణానికి తగిన పాపం. ఒకవేళ మంత్రశక్తితో వారీపని చేసినట్టు చెప్పారా, అపొస్తలులను చంపివేయవచ్చు.

ఆ తరువాత, ''ఏ నామమునుబట్టి మీరు దీనిని చేసితిరని'' - సభవారు అపొస్తలులనడిగారు. ''నామము'' అనేది ''అధికారమనే''[29] భావంతో వినియోగించ బడింది. ఆయన సిలువవేయబడడానికి కొద్ది దినాలకుముందు, యిదే జనం యేసునొద్దకు వచ్చి - ''ఏ అధికారమువలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు? ఈ అధికారమెవడు నీకిచ్చెనని'' అడిగారు. అదే దేవాలయపు ఆవరణంలో తిరిగి వారు అదే ప్రశ్న ఆయన అపొస్తలులనడిగారు. ఈ రెండు సందర్భాలలోకూడ - ''అధికారంలో ఉన్నది మేము. అధికారం మాకు ఉండగా ఈ పని చేయుటకు మీకు ఎంత ధైర్యం?'' అనే భావాన్నే వారు కనుపరచారు. న్యాయసమ్మతంకాని మరి యేయితర అధికారాన్నిగూర్చియైనా అపొస్తలులు తెలుపుతారనే ఉద్దేశంతోనే వారు ఈ ప్రశ్న అడిగియుంటారు.

మూడవ ఉచ్చు, లేక బోను చాల కుయుక్తితోకూడింది - మరణకరమయ్యింది. ''మీరు'' అనేది తెలుగులో మొదట ఉందిగాని, గ్రీకులోనైతే ''మీరు'' అనే మాటను ఒత్తి పలికినట్టు చివరిలో ఉపయోగించబడింది. నీవు నీ ప్రతిపాదనను

చదివేటప్పుడు ''మీరు'' అనే పదాన్ని నొక్కిచదువు - ''ఏ (అధికారము) బలముచేత ఏ నామమును బట్టి దీనిని మీరు చేసితిరి?'' మరో విధంగా చెప్పాలంటే - ''మీవైపు మీరు చూచుకొని, మావైపు చూడండి - మమ్మును మా అధికారాన్ని సవ్వాలు చేయడానికి మీరు ఏపాటివారు?'' అన్నట్టుంది. అపొస్తలులు - విద్యలేనివారైనట్టు, పామరులు (తర్ఫీదు) లేనివారైనట్టు వారు భావించారు (13 వ.). వారి మాటల్లో పరిహాస మున్నట్టుంది. అపొస్తలులకు కోపం రేపబడేలా వారి ప్రశ్నలున్నాయి. ''విస్తారమైన మాటలలో దోషముండకమానదు'' (సామెతలు 10:19) అనే మాటలమీద అధికారులు ఆధారపడినట్టున్నారు.

సాతాను నిన్ను కష్టపెట్టినప్పుడు, తన చట్టాలననుసరించి నీవు ఆడాలని వాడు కోరుకొంటాడు. కీడుకు ప్రతికీడు నీవు చేయాలని వాడు కోరుతూ ఉంటాడు. అంటే, తానేది చేస్తే, తిరిగి నీవదే చేయాలని కోరతాడు. తన పద్ధతిలో నీవు బదులిచ్చినప్పుడు, వాడు తన పంతాన్ని నెగ్గించుకొన్నాడు; తన ఆటను గెలుచుకున్నాడు (తన యుద్ధాన్ని జయించాడు).

నేనే ఆ సభయెదుట నిలిచియున్నట్టయితే, నా మనోభావాలు కొట్టబడి, గాయపరచబడియుండేవే; నా నాలుక నాకోపానికి స్వాధీనమైయుండేదే, నేను ఆ సభవారి చేతుల్లో చిక్కుబడియుండేవాడనే. అయితే, పేతురు ఎలా బదులిచ్చాడో గమనించు: ''అప్పుడు పేతురు - ప్రజల అధికారులారా, పెద్దలారా ... అంటూ ప్రారంభించాడు '' (8 వ.). ఆ సభవారిని గౌరవపదంగా సంబోధించాలంటే - ''ప్రజల అధికారులారా, పెద్దలారా'' - అనే అనాలి. ''గౌరవనీయులగు నాయకులారా, మా జాతీయ పెద్దలారా''[30] అని సంబోధించినట్టు ఒక రచయిత అన్నాడు. పేతురు తన సమాధానాన్ని బహు మర్యాదగా ఆరంభించాడు! ''దానిమీద ఉప్పురుద్దకుండానే, ఆత్మ ఖడ్గము బహులోతుగా ఛేదించుతుంది.''[31] మనం అందరియెడల మర్యాదగలవారమై యుండాలి, వారు ఎలాగు మసులుకోవాలో అలాగు ఉన్నందు వలనకాదుగాని, మనం ఏమైయుండాలో అలా ఉండడానికి ప్రయత్నిస్తున్నాం గనుకనే మనం అలా జరిగించాలి.

ఈసారి సాతాను నిన్ను కష్టపెట్టినప్పుడు, నిన్ను బాధించినవారు ఎంత నీచంగా ఉన్నారో, అంతనీచంగాను, ద్వేషపూరితంగాను ఉండేలా నీవు శోధింపబడవచ్చు. అయితే ప్రభువైన యేసు మరో చెంపతిప్పమన్నారు (మత్తయి 5:39). తన చట్టాల ప్రకారం నీవు ఆటలాడేలా తన తంత్రాల్లో అపవాది నిన్ను పడవేయకుండ కాచుకో!

## ముగింపు

''సాతాను నిన్ను కష్టపెట్టినప్పుడు'' అనే అంశాన్ని వచ్చే పాఠంలోకూడా కొనసాగించుదాం. అయితే, ప్రస్తుతానికి, స్వపరీక్షకొరకు కొంతసేపు యిక్కడ

ఆగుదాం. ''సాతాను నన్నెప్పుడైనా కష్టపెట్టాడా? ఒకవేళ కష్టపెట్టితే, నేనెలా ప్రవర్తించాను? క్రైస్తవునిలా ప్రవర్తించానా?'' అపవాదిలా ప్రవర్తించానా? ప్రస్తుతపు నీ సమాధానమేమైయున్నా, అపవాది నిన్ను ఈసారి బాధించితే, దేవుని సహాయంతో- నీవు ఎలా ప్రవర్తించాలో, అలాగే ప్రవర్తించేలా జాగ్రత్తపడు.

## ప్రసంగ సూచనలు

The First Opposition (4:1-31) అనే పేరుతో Richard Rogers ఒక ప్రసంగం చేశాడు. దానికి నాల్గుపాయింట్లున్నాయి: (1) వ్యతిరేకత ప్రత్యక్షపరచబడింది (4:1-7), (2) వ్యతిరేకత ఎదుర్కొనబడింది (4:8-12), (3) వ్యతిరేకత జతచేయబడింది (4:13-22), (4) వ్యతిరేకత తగ్గింపబడింది (4:23-31).

---

సూచనలు

[1]క్రీస్తుయొక్క సిలువ మరణంతో వాడు పరిమితి చేయబడ్డాడు (ప్రకటన 12:11). వాడుగాని, వాని దయ్యాలుగాని, క్రొత్తనిబంధన కాలంలోవలె, నేడు ఎవరినంటే వారిని పట్టే వీలులేకుండ చేయబడింది. అయితే, వానికి శక్తి లేదనిగాని, వాడు చురుకుగా ఉండడనిగాని దీని భావంకాదు. [2]మెస్సీయానుగూర్చి వ్రాయబడిన కీర్తననుబట్టి మనకు ఈ విషయం తెలుస్తుంది. ప్రకటన 12:5లో ఆయన్ను వర్ణించడానికి, కీర్తన 2 ఉపయోగించబడింది. [3]కార్యగ్రంథంలో అపవాదిని సూచించే రిఫరెన్సులు - 5:3; 13:10; 26:18 చూడు. [4]యేసు నామము - అనే దానిమీద ఉంచిన ప్రాముఖ్యతను గమనించు. గత పాఠంలో చూపిన ప్రాముఖ్యతను ఈ పాఠంలో కొనసాగిస్తాం. [5]లూకా 21:12-17 మొత్తంగా చూడు. మత్తయి 10:17-18; యోహాను 15:18-16:4 వరకు కూడా చూడు. [6]The Twentieth Century New Testamentలోను, తన Commentaryలో Bruceను -3వ వచనాన్ని యిలా తర్జుమాచేసినట్టున్నారు (F. F. Bruce, *The Book of Acts*, The New International Commentary on the New Testament, rev. ed. [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1989], 89). [7]క్రొత్తనిబంధన కాలం వచ్చేసరికి, చాలమంది యాజకులుండేవారు. వారందరు ఒకేసారి దేవాలయపు కార్యక్రమాలను జరిగించనవసర ముండేదికాదు. యాజకులు 24 తరగతులుగా విభజింపబడ్డారు. వంతులచొప్పున ఒక్కొక్కరు తరగతివారు యాజకధర్మం జరిగిస్తుండేవారు (లూకా 1:8ని గమనించు). ఇలా కొనసాగింపబడడానికి, దేవాలయపు ఆరాధనలో ప్రతిభాగాన్ని పైవిచారణ చేయడానికి కొందరు యాజకులు నియమింపబడేవారు. ఈ యాజకులకు సాధారణమైన యాజకులకంటె ఎక్కువ అధికారముండేది. గనుక వీరిని ప్రధానయాజకులనేవారు. వీరి నియామకంలో రాజకీయాలు ప్రవేశించాయి. [8]దావీదు దేవాలయ నిర్మాణానికి సిద్ధపడుతూ ఉండగా, యాజకులలో కొందరిని ''ద్వారాపాలకులుగా'' నియమించాడు (1 దినవృ. 26:1-19). ద్వారపాలకులంటే, కేవలం తలుపులు తీసి, తలుపు మూసేవారు మాత్రమే కాదు. వారు దేవాలయాన్ని ''కాయువారు''; నిశబ్దంతో, భక్తితోకూడిన వాతావరణాన్ని కాపాడవలసినవారు వీరే. ఈ ద్వారపాలకులకు నాయకుడుంటాడు. అతడే ఈ దేవాలయపు అధిపతి. లూకా 22:4, 52లో - దేవాలయపు అధిపతులని బహువచనంలో ఉంది. (KJV) లూకా 22:4, 52లో ఉపయోగింపబడిన గ్రీకు పదమే, అపొ. 4:1లో ప్రయోగింపబడింది. దేవాలయంలో తక్కిన డ్యూటీలు జరిగినట్టే ఈ డ్యూటీకూడ మారుతూ ఉండవచ్చు. వీరిని నియమించడానికికూడా రాజకీయాలే ఉపయోగించబడ్డాయి. రాజకీయ అవినీతికి మిక్కిలి అనువైన చోటుగా దేవాలయం మారిపోయింది. [9]''సద్దూకయ్యులు''ను గ్లోసరీలో చూడు. శిష్యులను వ్యతిరేకించుటలో పరిసయ్యులకంటే, సద్దూకయ్యులే ముందంజవేసినట్టు కన్పించడం ఆశ్చర్యంగా ఉంది. ప్రభువైన యేసును ఎదుర్కొన్నది ప్రాముఖ్యంగా పరిసయ్యులేగాని, సద్దూకయ్యులుకాదు. అయినా,

అపొస్తలులయొక్క పునరుత్థాన సందేశం పరిసయ్యులు నమ్మారు. కాని సద్దూకయ్యులు నమ్మలేదు (23:6-8). అందువలన ప్రారంభంలో సద్దూకయ్యులు బహుగా కలతచెందారు. [10]ప్రభువైన యేసుకు కలిగించిన మనోవైఖరినే వారు కూడా కలిగియున్నారు (యోహాను 11:45-53 చూడు).

[11]యేసుయొక్క పునరుత్థానాన్నిగూర్చి అపొస్తలులు మాట్లాడినప్పుడు, వారి మాటలు ఆయనకు సంబంధించినవిగాను, ప్రత్యేకింపబడినవిగాను గోచరించాయి. ''దేవుడు ఆయనను మృతులలోనుండి'' లేపారు (3:15). ''మృతులలోనుండి పునరుత్థానము కలుగునని'' ప్రయోగింపబడిన మాటలనుబట్టి, కొందరు వ్యాఖ్యానకర్తలును, తర్జుమా దారులును ఏ నిర్ణయానికి వచ్చారంటే - ప్రభువుయొక్క శరీర పునరుత్థానం, మృతులందరికి కలుగబోయే పునరుత్థానాన్నిగూర్చి అపొస్తలులు బోధించారన్నారు (1 కొరింథీ. 15:20-29). The New Century Versionలో - ''యేసుయొక్క శక్తినిబట్టి జనులు మృతులలోనుండి లేతురని వారు ప్రసంగించుచుండిరి''అని ఉంది. C. H. Rieu ''కార్యముల'' తర్జుమాలోనేమో, ''పునరుత్థాన సిద్ధాంతాన్ని యేసుయొక్క సంభవంతో రుజువుచేయ ప్రయత్నించుచున్నారని'' ఉంది. [12]యేసు మరణానికి కొద్ది దినాలముందు, ఈ అంశంమీదనే వారాయనను ఎదుర్కొన్నారు (మత్తయి 22:23-33). [13]అది దేవాలయంలో ఒక గదియైయుండవచ్చు. [14]పేతురు ప్రసంగం రమారమి సాయంత్రం 3గంటలు దాటిన తరువాత ప్రారంభించినా, ఆటంకపరచబడేటప్పటికి రమారమి సాయంకాలమై యుండవచ్చు. గనుక కార్యగ్రంథంలో లూకా కుదింపబడిన ప్రసంగాలు యిచ్చాడనడానికి యిదొక రుజువుగా ఉంటుంది. [15]యిర్మీయా 21:12లో ''ప్రతి ఉదయము'' ''న్యాయముగా తీర్పుతీర్చుడి'' అని ఉంది. చావుబ్రదుకులకు సంబంధించిన ఏ కేసైనా రాత్రివేళ తీర్చకూడదనే సిద్ధాంతం యూదులకు ఉంది. ప్రభువైన యేసు విషయంలో దాన్ని వారు ప్రక్కనపెట్టారు. (తమకు అనుకూలమైన వాటికి మాత్రం వారు ఆ సిద్ధాంతాన్ని అమలు చేస్తారు). [16]విశ్వాసమనేది విశాలమైన భావంతో ఉపయోగింపబడినప్పుడు, ''విధేయతకు'' అది పర్యాయపదంగా ఉపయోగించబడింది. ఉదాహరణకు, యోహాను 3:36లో యిలా వ్రాయబడియుంది. 'కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడుకానివాడు జీవముచూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును''. [17]నేను వీటిని "bridge conversions'' అని అంటాను. దీన్నిగురించి మరికొంత తరువాత చెప్పుతాను. [18]Bernard R. Youngman, *Spreading the Gospel* (London: Hulton Educational Publications, 1968), 18. [19]పాఠంలో కేవలం క్లుప్తీకరించబడిన రూపమే మనకు ప్రదర్శింపబడినందున, బాప్తిస్మం పొందాలని పేతురు వారికి తెలియజేసియుండవచ్చు, అయితే దాఖలు చేయబడిన ప్రసంగం మేరకు, ఆ సంగతి తెలిపినట్టులేదు. [20]''శాస్త్రులకు'' అనేది NIVలో ధర్మశాస్త్రోపదేశకులు అని వుంది.

[21]4:15లో ''సభ'' అని తర్జుమాచేయబడిన పదం గ్రీకులో "*sunedrion*'' అని ఉంది. దీన్ని NIV "Sanhedrin'' అని తర్జుమాచేసింది. "Sanhedrin'' అనే పదాన్ని గ్లోసరీలో చూడు. [22]ఉద్యోగ విరమణ జరిగిన తరువాత - మిలిటరి ఆఫీసర్లనుగాని, మిగిలిన గొప్ప పదవులలో ఉండిన వారినిగాని పిలిచినట్టు ''అన్న'' అనే వానికి యిది ఉపయోగించబడింది (మాజీ ప్రసిడెంట్‌లా). [23]లూకా 3:2 గమనించు, యూదులమధ్య అతనికెంతటి పలుకుబడి ఉందో దానిని - ప్రభువైన యేసును బంధించి మొదటిగా ''అన్న'' యొద్దకు కొనిపోవడంలో మనం గమనించవచ్చు (యోహాను 18:13). [24]అపొస్తలుల దినాల్లో, యూదుల యాజకత్వమంతా దుర్నీతితో కూడిందిగా తయారయ్యింది. ధర్మశాస్త్రానుసారంగా ప్రధానయాజకుని నియమించే దానికి బదులు, అధికార పద్ధతిలోనే అతని నియమించడం జరగుతుంది. అందువలన ప్రధానయాజకులు వస్తున్నారు, పోతున్నారు. కొన్ని ముఖ్యమైన కుటుంబాలనుండే యిది జరుగుతుంది. ప్రధానయాజకుని బంధుజనమే సాధారణంగా పలుకుబడి కలిగినవారుగా ఉండేవారు. [25]పారంపర్యంగా, సెన్‌హెడ్రిన్‌లో డెబ్బైమంది సభ్యులుంటారు; వారితోపాటు ప్రధానయాజకుడొకడుంటాడు. [26]ప్రధానయాజకుని బంధుజనం, వారిచుట్టు "advisory board''లా యవ్వనస్థులు నిలిచియున్నట్టున్నారు. [27]పునరుత్థానాన్ని వారు ప్రకటించుతున్నందువలన సద్దూకయ్యులు బహుగా కలవరపడ్డారు (1-2) తప్పుబోధను బోధించుతున్నట్టు సద్యూకయ్యులు అపొస్తలులమీద నేరస్థాపనచేయలేరు. కారణమేమంటే సభలోని పరిసయ్యులు - శరీరపునరుత్థాన్ని నమ్ముతారు (5:34). [28]చివరి రెండులైన్లు Richard Rogers, "*The First Opposition*'' Sermon preached at Sunset church of Christ, Lubbock, Texas, n.d. నుండి తీసికొనబడ్డాయి. [29]ఇది ఈ రూపంగా, James Moffatt, Charles B. Williams, C. H. Rieu, and Edgar J. Goodspeed. మొదలైన అనేక తర్జుమా దారులచే అనువదింపబడింది. దీనికి గతపాఠంలోని చర్చనుకూడా చూడు. [30]Kenneth N. Taylor, in the Living Bible. [31]Jimmy Allen, Survey of Acts (Searcy, Ark.: Jimmy Allen, 1986), 51.